


నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

**ప్రకాశం బాపట్ల**

సోమవారం | 11 ఆగస్టు 2025 | పేజీలు 8


# పబ్లిసిటీ పిచ్చితో.. పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ

- రైతుల సంక్షేమం కోసం పాటుపడుతోన్న కూటమి ప్రభుత్వం
- విత్తనం నుంచి విక్రయం వరకు రైతులకు అండ
- ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో నగదు అందజేత
- నేడు రాజముద్రతో రైతులకు కొత్త పాస్ పుస్తకాలు
- గత అయిదేళ్ల వైకాపా పాలనలో వ్యవసాయ రంగం నిర్వీర్యం
- జరుగుమల్లి మండలం కామేపల్లిలో అన్నదాత సుఖీభవ కృతజ్ఞతగా ట్రాక్టర్లతో భారీ ర్యాలీ
- ర్యాలీలో మంత్రి డాక్టర్ స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య




జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పాటుపడుతోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం కామేపల్లిలో అన్నదాత సుఖీభవ కృతజ్ఞతగా ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మంత్రి డాక్టర్ స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం పాటుపడుతోందన్నారు. విత్తనం నుంచి విక్రయం వరకు ప్రతి దశలోనూ రైతులకు అండగా ఉంటున్నామని చెప్పారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతులకు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. రైతులకు సబ్సిడీకి యంత్రాలు, యంత్ర పరికరాలు ఇస్తున్నామని చెప్పారు. గత 5 ఏళ్ల వైసీపీ పాలనలో జగన్ వ్యవసాయ

మిగతా 6లో






# అన్నదాతల అభ్యున్నతికి కృషి చేయాలి

**సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీల నియామకం**

**చైర్మన్లు, డైరెక్టర్లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి**

పర్చూరు, మేజర్‌న్యూస్: రైతాంగానికి సహకార సంఘాలు వెన్నుదన్నుగా నిలవాలని, అన్నదాతల అభ్యున్నతే లక్ష్యంగా త్రిసభ్య కమిటీలు పనిచేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. పర్చూరు నియోజకవర్గంలో పలు సహకార సంఘాలకు చైర్మన్‌తో పాటు మరో ఇద్దరు డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ సహకార సంఘాల బలోపేతం కోసం నూతన త్రిసభ్య కమిటీలు పని చేయాలని కోరారు. రైతులకు సేవలను విస్తృతం చేయాలని రైతాంగానికి అనునిత్యం అందుబాటులో ఉంటూ సేవలందించాలని సూచించారు. నూతనంగా నియామకమైన చైర్మన్లు, డైరెక్టర్లకు ఎమ్మెల్యే ఏలూరి శుభాకాంక్షలు తెలిపారు.

కమిటీలు ఇలా..

కొలలపూడి పిఏసిఎస్ 



చైర్మన్‌గా తాటి నాగార్జున, డైరెక్టర్లుగా ఎడవల్లి ఆదినారాయణ, మెట్టల నాగేశ్వరరావు.

వలపర్ల పిఏసిఎస్ చైర్మన్‌గా కంభంపాటి హనుమంతరావు డైరెక్టర్లుగా తన్నీరు అంకమ్మ, నతాన్ని మునీబాబు.

చింతగుంపల పీఏసిఎస్ చైర్మన్‌గా బత్తుల శ్రీనివాసరావు, డైరెక్టర్లుగా సందు శ్రీనివాసరావు, యాదల నాగేశ్వరరావు.

నీలాయపాలెం పిఏసిఎస్ చైర్మన్‌గా తుమాటి

మిగతా 6లో





5 లో...

# అభిమానుల కోలాహలం నడుమ మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పుట్టినరోజు వేడుక

**ఉమ్మడి ప్రకాశం జిల్లాల నుంచి భారీగా తరలివచ్చిన అభిమానులు**

**పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించిన శిద్దా రాఘవరావు, శిద్దా సుధీర్‌కుమార్**

**గోల్డెన్ గ్రానైట్ మేనేజర్ ఏ.గిరి, జిల్లా ఆర్యవైశ్య సంఘం, జ్యోతి గ్రానైట్స్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్**

# ఏలూరి కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన

**ఎన్టీఆర్, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటాలకు నివాళులు**

**751 మంది హాజరు 334 మంది శస్త్రచికిత్సకు రిఫర్**

పర్చూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరి సారథ్యంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో నోవా అగ్రి గ్రూప్, ఏలూరి ఛారిటబుల్ ట్రస్ట్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి 751 మంది హాజరు కాగా 334 మందిని వైద్యులు శస్త్రచికిత్సకు రిఫర్ చేశారు. ఉదయం 7 గంటల

మిగతా 6లో



## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



బాపట్ల, మేజర్‌న్యూస్: నూతన బార్ పాలసీలో బీసీలకు 10 % రిజర్వేషన్ రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. ఈ సందర్భంగా ఆనందంతో మునిగిపోయిన గౌడ పెద్దలు తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గీత కార్మిక సంక్షేమానికి ఇది చారిత్రాత్మక నిర్ణయం అంటూ పలువురు గౌడ్ నాయకులు ప్రశంసల వర్షం కురిపించారు.కార్మికుల చెమట చుక్క విలువ తెలిసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని గర్జించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంవత్సరం కాలం పూర్తి చేసుకుని రాష్ట్రాన్ని దేశంలోనే ఆర్థిక అభివృద్ధి దిశగా పరుగులు తీస్తున్న ఈ తరుణంలో గీత కార్మికుల కోసం వృత్తిపరమైన అవకాశాన్ని ఇంకా పెంచాలి అని ఒక ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీకి అనాదిగా అండదండలనిస్తూ పునాదిగా నిలబడిన గౌడు సంఘీల కోసం మంచి చేయాలి వారి ఆర్థిక స్థితిగతులు ఇంకా మెరుగుపరిచే విధంగా మొన్నటికీ మొన్న వైన్ షాపుల్లో కూడా ప్రత్యేకంగా మళ్ళీ టెండర్లు పిలిచి టెండర్లో పాల్గొనే ప్రక్రియ గౌడ కులస్తులకి కలసిన విధానం అలాగే ఇప్పుడు బారుపాలసి తీసుకొచ్చి సుమారుగా 850 పైచిలుకు షాపుల్లో రాష్ట్రం మొత్తం గౌడ సంఘీయులకే ఇవ్వాలి అని మన ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చాలా హర్షించదగ్గ విషయమని తెలియజేశారు. సంవత్సరానికి పెట్టిన బార్ లైసెన్స్ అమౌంట్లో 50% డబ్బులకి ఈ లైసెన్స్ ఇచ్చే విధానం నిజంగా మన కార్మిక సంఘాలు గౌడ్లున్న కార్మిక సంఘాలు అలాగే కలుగీత కార్మిక సంఘాలు మన గౌడ్ సామాజిక వర్గం మొత్తం కూడా చాలా గొప్పగా అభివర్ణించాలి ఆనందపడాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల నియోజకవర్గం పరిశీలకులు బొంతు శివ సాంబిరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, కర్పూరపు రామారావు, పరిశా రమేష్ గౌడ్, మారీదు వెంకటేశ్వరరావు, కందుల బాల కోటేశ్వరరావు, సురగాని శేఖర్, కర్పూరపు వేణు, మురళి, తాతా చినబాబు,కృష్ణ గౌడ్, విచారపు మునేశ్వరరావు, గుడిపల్లి సాంబశివరావు, రవి,శివ బాబు,పాములు, చలమయ్య, కేసాని వీర రాఘవులు, గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జట్టుకు ఎంపిక





బాపట్ల, మేజర్‌న్యూస్: ఈ నెల 13 నుండి 17 వరకు 78వ సీనియర్ నేషనల్ ఆక్వాటిక్ ఛాంపియన్ షిప్ 2025 స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, గుజరాత్ స్టేట్ ఆక్వాటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి సీనియర్ వాటర్ పోలో పోటీలకు బాపట్ల పట్టణానికి చెందిన ఉప్పల డోనాల్డ్ వెంకట్ గౌడ్, పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామానికి చెందిన ఖాజా మొహిద్దిన్ షేక్ లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున ఆడనున్నారు. ఈ క్రీడాకారులు గతంలో అనేక మార్లు జాతీయ స్థాయి ఈత పోటీల్లో పాల్గొని విజయం సాధించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. వీరి అనుభవం ఆంధ్ర ప్రదేశ్ వాటర్ పోలో టీం కి కలిసివచ్చే అదనపు బలంగా మాజీ క్రీడాకారులు, క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నేడు బహిరంగ వేలం పాట



పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్ : మండలంలోని చందోలు గ్రామంలో గల శ్రీ బగళాముఖీ అమ్మవారి ఆలయంలో ఈనెల 7వ న వాయిదా పడిన కొబ్బరి చిప్పల సేకరణ బహిరంగ వేలం పాట నేడు అమ్మవారి ఆలయ ఆవరణ యందు మరొక మారు జరుపబడునని ఆసక్తి గలవారు ప్రధమ ధరావతు చెల్లించి పాటలో పాల్గొనవచ్చునని ఆలయ కార్య నిర్వహణ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.



## పివిఎన్ మాధవ్ జన్మదిన వేడుకలు

ఇబాపట్ల టౌన్ మేజర్‌న్యూస్: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలను బాపట్లలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు కొండముది బంగారుబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ జన్మదినం సందర్భంగా ఆదివారం పట్టణం లోని పోలేరమ్మ తల్లి గుడిలో అధ్యక్షులకు మంచి భవిష్యత్తు లభించాలని,రాష్ట్రానికి మంచి జరగాలని, పాడి పంటలు పుష్కలంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాపట్ల ఏరియా వైద్యశాల లో రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్బంగా పట్టణం లోని బిజెపి శ్రేణులు రాష్ట్ర అధ్యక్షులకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్ర వెంకట రామకృష్ణ బాబు, కొండారెడ్డి అనిల్, జీవీఎల్ మోహన్ గౌడ్, బి వి సత్యనారాయణ, మువ్వల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామ వృద్ధాశ్రమంలో అన్నదానం

అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జన్మదినోత్సవం పురస్కరించుకొని సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామివారి ప్రాంగణంలో ఉన్నటువంటి శ్రీరామ వృద్ధుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఆదివారం జరిగింది. అద్దంకి పట్టణ బిజెపి నాయకులు లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ జువ్వి రాము యాదవ్ ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి బాపట్ల జిల్లా అధ్యక్షులు కొండమూది బంగారు బాబు మరియు బాపట్ల జిల్లా ఉప అధ్యక్షులు ఎం ఎల్ సుబ్రహ్మణ్యం శర్మ, అద్దంకి మండల అధ్యక్షులు ఈద చిన్న శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఆర్డీవో



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ వ్యక్తిగత శుభ్రతను పాటిస్తూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని ప్రజలకు ఆర్డీవో గ్లోరియా సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం ఆర్డిఓ గ్లోరియా, పురపాలక కమిషనర్ పట్టణ పరిధిలోని మూడో వార్డు రాజీవ్ గాంధీ కాలనీ లో నిలిచి ఉన్న వర్షపు నీరును పురపాలకు సంఘం తరలిస్తున్న విధానం కమిషనర్ తో పాటు పరిశీలించారు. దోమలు లార్వా వృద్ధి చెందకుండా లార్వాను తినే తంబుషియా చేపలను నీటిలో విడుదల చేసిన వివరాలు కమిషనర్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రమాదకర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు ఆదేశించినట్లు తెలిపారు. దోమల నివారణకు పట్టణ పరిధిలోని ప్రతి వార్డులో ఫాగింగ్ నిర్వహించాలని నీటి నిలువల పైన యాంటీ లార్వల్ పిచికారి చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితి దృష్ట్యా సచివాలయ ఏఎన్ఎం, ఆశ వర్కర్లు మీ గృహాలను సందర్శిస్తారని వ్యాధులను గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తారన్నారు. ఈ సందర్భంగా కాలనీ లో ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకుని ప్రమాదకర వ్యాధులు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

## ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌కు విశేష స్పందన



చీరాల, మేజర్‌న్యూస్: సమాజ సేవలో ముందుండి ప్రజలకు చేయూతనివ్వడం గొప్ప లక్షణమని అటువంటి సేవా దృక్పథంతో ఉన్నం సంగీతరావు జ్ఞాపకార్ధంగా కుటుంబ సభ్యులు ఉచిత మెగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేసి సేవా గుణం చాటుకోవటం ప్రశంసనీయం అని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయ మూర్తి సుమతి జగడం అన్నారు. ఆదివారం పట్టణంలోని పేరాల ఐఎల్‌టిడి రోడ్డులో ఉన్న స్వర్గీయ ఉన్నం సంగీతరావు, యంయం జి.ఫ్లోరెన్స్ దంపతుల వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకుని వారి ఆశీస్సులతో కుమారుడు యు. ప్రసాద్ బాబు, మనవరాలు డాక్టర్ ఉన్నం షెర్లీ ఫ్లోరెన్స్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హై కోర్టు జడ్జి సుమతి జగడం హాజరై మాట్లాడారు. విశ్రాంత అధ్యాపకులైన ఉన్నం సంగీతరావు అనేక మంది విద్యార్థులను ఉన్నత స్థాయికి చేర్చిన గొప్ప గురువని ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్ర మాలు నిర్వహించడం సమాజానికి మేలుని చేకూరు స్తుందని ఆమె ప్రశంసించారు. వైద్యులు, ప్రసాద్ డయాగ్నోస్టిక్స్ సహ కారంతో జరిగిన ఈ క్యాంప్‌లో హృదయ వ్యాధు లు, కంటి, దంత, మధుమేహం తదితర విభాగాల నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించారు. మందులు ఉచితంగా పంపిణీ చేయడంతో రోగులు సంతోషం వ్యక్తం చేశారు. 400 మందికి పైగా ప్రజలు ఈ శిబిరంలో వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా యు.ప్రసాద్ బాబు మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం మెడికల్ క్యాంప్ నిర్వహించి సమాజానికి సేవ చేస్తాం అని తెలిపారు.కార్యక్రమానికి హాజరైన న్యాయమూర్తి సుమతి జగడంకు ముందుగా కుటుంబ సభ్యులు పుష్పగుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ నీలం జి.మొహేనార్జున్, డాక్టర్ ఇవాంజెలినా బ్లేస్సి, డాక్టర్ జోష్నా,డాక్టర్ ప్రమోద హరి, డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ పుష్ప, డాక్టర్ కోలా విజయ శేఖర్, డాక్టర్ సూర్య తేజ, డాక్టర్ వి.రాజా సిల్వర్, డాక్టర్ దీప్తి గ్రేస్, డాక్టర్ యు. షెర్లీ ఫ్లోరెన్స్ తదితరులు వైద్య సేవలు అందించారు. నిర్వాహ కులు యు.కిరణ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని మహిళ మృతి


కొండపి, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్దకళ్లుంట గ్రామానికి చెందిన పాలపర్తి రాజశ్రీ పోతురాజు 29 సంవత్సరాలు అను ఆమె ఆదివారం భర్త నిత్యం మద్యం తాగుతుం డగా మనస్థాపం చెంది ఆమె తన ఇంట్లో వంట రూం లో చీరతో ఉరి వేసుకొని చనిపోయింది. వచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ప్రేమ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలియజేశారు.





## అమ్మవారి సంబరాలకు వెళ్తున్న నలుగురుకి గాయాలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూ స్:అమ్మవారి సంబరాలకు వెళు తున్న వాహనం పై నుండి పడి నలుగురికి తీవ్ర గాయాలు.సేకరించిన వివ రాల ప్రకారం భట్టిప్రో లు మండలంలోని కొనేటిపురం గ్రామానికి చెందిన పలువురు ఆదివారం కృష్ణా జిల్లా పామర్రు సమీప గ్రామంలో ని అమ్మవారికి పసుపు,కుంకుమలు చెల్లించటానికి వెళ్తున్న సమయంలో ప్రయాణిస్తున్న వాహనం వేమవరం వంతెన వద్ద మలుపు తిరుగుతుండగా టాటా ఏ సీ ఈ వాహనం వెనుక వైపు డోర్ ఒక్కసారిగా కిందకు ఊడి పోయింది. దీంతో వెనుక వైపు డోర్ పై న కూర్చున్న 4 గురు క్రింద పడిపోయారు.నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.దీంతో అదేవాహనం లో బాధితులను భట్టిప్రోలు ప్రభుత్వ వైద్యశాలకు బంధువులు తీసుకు రాగా వైద్యులు ప్రధమ చికిత్స అందించారు.మెరుగైన చికిత్స కోసం108 వాహనం లో తెనాలికి తరలించారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ జొన్న రత్తయ్య,వెంకటేశ్వరరావు,గుర్రం శ్రీనివాసరావు,మోర్ల వెంకయ్యలను తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



## రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవన్ జన్మదిన వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.యన్.మాధవన్ జన్మదిన వేడుకలను ఆదివారం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య, మండల బిజెపి అధ్యక్షుడు ఇండ్ల వెంకటసత్యం అధ్వర్యంలో బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు పంచుకుని మాధవన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ యువ నాయకత్వం మాధవన్ అధ్వర్యంలో రాష్ట్రంలో బిజెపి మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటూ మాధవన్ కు నియోజకవర్గ బిజెపి తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలువుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో కె.వి.రమణయ్య, ఇండ్ల సత్యం, జాజం చినసుబ్బయ్య, కె.వి.సుబ్బారావు, పి.శ్రీనివాసులు, కె.హరగోపాల్ తదితరులు ఉన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభల కరప్రత్రం ఆవిష్కరణ



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఈ నెల 12, 13 తేదీల్లో కనిగిరిలో జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం గన్నవరం గ్రామంలో మహాసభల కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి బొందలపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు ఆగస్టు 12వ తేదీ సాయంత్రం మూడు గంటలకు ప్రదర్శన టీచర్స్ అకాడమీ నుంచి ప్రారంభమై, సాయంత్రం నాలుగు గంటలకు బహిరంగ సభ క్లబ్ రోడ్‌లో జరుగుతుందని, 13వ తేదీన ప్రతినిధుల మహాసభ టీచర్స్ అకాడమీలో జరుగుతుందనివారన్నారు. ఈ మహాసభలకు కామ్రేడ్ వి.వెంకటేశ్వర్లు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరవుతారని జరిగిన మూడు సంవత్సరాల కాలంలో రివ్యూ చేసుకొని రాబోయే మూడు సంవత్సరాల ప్రణాళిక చర్చించుకోవడం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం గౌరవఅధ్యక్షులు రాయల మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ జిల్లా తూర్పు ప్రాంతంలో కామ్రేడ్ తవణం చెంచయ్య, పశ్చిమ ప్రాంతంలో కామ్రేడ్ సూరా పాపిరెడ్డి గారు నడిపిన గ్రామీణ పేదల ఉద్యమాలను మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు ఈ మహాసభలు వేదిక కానున్నాయని, సమాజంలో అట్టడుగునున్న శ్రమజీవుల హక్కుల రక్షణ కోసం వ్యవసాయ కార్మిక సంఘం చేస్తున్న ఉద్యమాలకు జిల్లా మహాసభలు జయప్రదానికి పెద్ద ఎత్తున మండలంలో ఉన్న ప్రజలు పెద్ద ఎత్తున హాజరై మహాసభ జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గన్నవరం గ్రామ కమిటీ అధ్యక్షులు సిగినమ తిరుపతయ్య, ఉపాధ్యక్షులు బొందలపాటి చిన్న కృష్ణమ్మ, బొందలపాట అచ్చమ్మ, దేగ తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కదిరి బాబురావు జన్మదిన వేడుకలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత, మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు పుట్టినరోజు సందర్భంగా ఆదివారం జన్మదిన వేడుకలను కదిరి బాబురావు విద్యాసంస్థల ఆధ్వర్యంలో అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు, ప్రజా ప్రతినిధులు, విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థుల హర్షధ్వానాల మధ్య భారీకేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సమాజ, ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయ రంగంలో రాణించి కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన అభివృద్ధి ప్రధాత కదిరిబాబురావు అని అదేవిధంగా నియోజకవర్గంలోని అన్నివర్గాల ప్రజల అభిమానాన్ని పొందిన మకుటంలేని మహానాయకుడుగా నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని పొంది అందరి వాడుగా రాణించి చరిత్రలోనే నిలిచేలా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి ప్రజల హృదయాల్లో నిలిచిన కదిరిబాబురావు భగవంతుని దయ,పెద్దల ఆశీస్సులు, ప్రజల దీవెనలతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని రానున్న రోజుల్లో మరింత ఉన్నత పదవులు పొంది ప్రజలకు సేవలు అందించాలని కోరుకుంటూ కదిరిబాబురావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు, విద్యాసంస్థల సిబ్బంది, విద్యార్థులు, అభిమానులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ దగ్ధం చేసిన కేసు విచారణ చేపట్టిన డీఎస్పీ నాగరాజు



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండలంలోని శతకోడు గ్రామానికి చెందిన గంగవరపు రామంజి రెడ్డి ట్రాక్టర్ పామాయిల్ తోటలో గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టారని నమోదైన కేసులో ఆదివారం మార్కాపురం డీఎస్పీ నాగరాజు శతకోడులో విచారణ జరిపారు. ట్రాక్టర్ తగలబెట్టిన నిందితులు ఎవరైవారు ఎంతటివారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని త్వరలోనే నిదితులను పట్టుకుంటామని డీఎస్పీ నాగరాజు తెలిపారు. జరిగిన సంఘటనను డీఎస్పీ నాగరాజుకి వైసీపీ పుల్లలచెరువు మండల పార్టీ అధ్యక్షుడు దోమకాల వెంకటేశ్వర్లు వివరించి చెప్పారు. డీఎస్పీతో పాటు ఎస్సై సంపత్ కుమార్ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల భవిష్యత్తుకు కూటమి కత్తెర

**- మీడియా సమావేశంలో గంగసాని లక్ష్మి -**




పామూరు, మేజర్‌న్యూస్: మహిళల జీవితాలను కాపాడాల్సిన కూటమి ప్రభుత్వం వారి గృహశాంతిపైనే కత్తి పెట్టిందని ఈ పాలన శాపం తప్ప మరొకటి కాదు అని వైయస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షులు పామూరు మండల ఎంపీపీ గంగసాని లక్ష్మి మండిపడ్డారు. ఆదివారం పట్టణంలోని వైసీపీ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి 2019–2024లో మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించారన్నారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లాలన్నా ఫ్రీ బస్సు అంటూ హామీ ఇచ్చిన చంద్రబాబు ఆ పథకానికి షరతులు విధించి మరోసారి మహిళ కలలను పగలగొట్టారు అని ధ్వజమెత్తారు. కూటమి పాలనలో రాష్ట్రం అంతా మద్యం మయమైందని బడి–గుడి అని తేడా లేకుండా మద్యం షాపులు పెరిగిపోతున్నాయని ఆమె విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి మద్యం నియంత్రణతో బెల్ట్‌షాపులు మూతపడ్డాయని కూటమి ప్రభుత్వం మద్యాన్ని ఏరులై పారిస్తూ పర్మిట్ రూములు రోడ్ల పక్క బాటిల్ అమ్మకాలు ఇవన్నీ మహిళల జీవితాలనే కాలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం తన విధానాలను మార్చుకోవాలన్నారు. సమావేశంలో మహిళ జిల్లాకార్యదర్శి గాయకవాడ సుహాసిని, పట్టణ అధ్యక్షురాలు ఒరుగంటి పద్మ, పందిటి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాటిని సత్కరించిన సొసైటీ చైర్మన్ వెంకటరెడ్డి




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆదివారం పామూరు మండల సొసైటీ అధ్యక్షుడుగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఉప్పలపాటి హరిబాబును అదేవిధంగా సొసైటీ డైరెక్టరు రహిముల్లాను సిఎస్‌పురం మండల తెలుగుయువత ప్రధానకార్యదర్శి, పిఏసియస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా టిడిపిలో కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందని అందుకు నిదర్శనం ఉప్పలపాటి హరిబాబును సొసైటీ అధ్యక్షుడుగా నియమించడమని హరిబాబు, రహిముల్లా ఆధ్వర్యంలో సొసైటీ అభివృద్ధి చెందాలని కోరుకుంటూ వెంకటరెడ్డి అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు



పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం స్థానిక భారతీయజనతాపార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ భారీ జన్మదిన కేకును కట్ చేసి అభిమానులకు పొంచిపెట్టారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు సేవలు అందించాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్ర అధ్యక్షులు మాధవకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్‌డి భాషా, మైనార్టీ నాయకులు షేక్ రఫీ తదితరులు ఉన్నారు.

# బుజ్జి డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ ప్రారంభం






పొదిలి, మేజర్ న్యూస్: స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్లోని నిమ్మయ్య హొటల్లో నూతనంగా ఏర్పాటు చేసిన బుజ్జి డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపును ఆదివారం సిఐ టి.వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ టి వెంకటేశ్వర్లును నిర్వాహకులు షేక్ బుజ్జి శాలువాకప్పి, మెమొంటో అందించి సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అత్యాధునిక టెక్నాలజీతో ఏర్పాటుచేసిన బుజ్జి డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాపు దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ జెడ్పిటిసి కాటూరి పెదబాబు, మాజీ సర్పంచ్ కాటూరి చినబాబు, మాజీ శివాలయం చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్‌బాషా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టా అయ్యప్పస్వామి పుట్టినరోజు వేడుకలు

మార్టూరు, మేజర్‌న్యూస్: అమ్మ ఆశ్రమంలో మార్టూరు వాస్తవ్యులు యువ నాయకులు శ్రీ పుట్టా అయ్యప్పస్వామి పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబసభ్యులు వారి మిత్రులు అమ్మఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం జరిపించారు. వారికి గుంటుపల్లి చందు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ వెంకటస్వామి మృతి

**నివాళులర్పించిన ఎస్సై, సిఐ**






పంగులూరు, మేజర్ న్యూస్: విధి నిర్వహణలో భాగంగా ఒంగోలు వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ పర్వత రెడ్డి వెంకటస్వామి (52)హార్ట్ ఎటాక్‌తో మృతి చెందారు. చిన్నగంజాం మండలం సోకిరాల గ్రామానికి చెందిన వెంకటస్వామి 1993నుండి పోలీస్ కానిస్టేబుల్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మృతుడు వెంకటస్వామికి భార్య హేమలత, కుమార్తెలు శ్రీలక్ష్మి, పల్లవిలు ఉన్నారు. వెంకటస్వామి జే.పంగులూరు పోలీస్‌స్టేషన్లో ప్రస్తుతం హెడ్ కానిస్టేబుల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అందరితో కలివిడిగా ఉండే వెంకటస్వామి హార్ట్ ఎటాక్ తో మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జున రావు, జే పంగులూరు ఎస్సై వినోద్ బాబు లు వెంకటస్వామి స్వగృహానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# వైభవంగా దేవతల మొదటి వార్షికోత్సవం

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో వెలిసి ఉన్న ఆరాధ్య దైవాలు పెద్దమ్మ, పొలేరమ్మ, గంగమ్మ అమ్మవార్ల మొదటి వార్షికోత్సవ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామమంతా పండుగ వాతావరణంలో నిండిపోగా భక్తుల సందోహంతో ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు, మంగళహారతులు నిర్వహించి దేవతలకు మహాభోగం సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి హాజరై దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ పెద్దలు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు ను టిడిపి నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు మార్నేని రామకృష్ణ, మార్నేని



మాల్యాద్రి, కందుల పిచ్చిరెడ్డి, బూత్ ఇన్చార్జి చీమలదిన్నె రవీంద్రబాబు, బండారు రమేష్, మన్నం శ్రీనివాసులు, బండారు మాలకొండ రాయుడు బండారు మాలకొండ రాయుడు, మనం నారాయణ, బాసు శ్రీనివాసరెడ్డి, బోడ మహేంద్ర, బోడ లక్ష్మయ్య, కందులు మధుసూదన్ రెడ్డి, బాసు రాజశేఖర్, రేగలగడ్డ రోశయ్య, బోడ రమణయ్య, బోడ రత్తయ్య, భాషం మహేష్, ధనెంకుల రవి, పునుగుబాటి రవి, కొప్పల్లి రాజా, దండిబోయిన మల్లికార్జున యాదవ్, బండారు నరసింహారావు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



## శిద్ధా రాఘవరావును సత్కరించిన అంకారావు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: చీమకుర్తి హరిహర క్షేత్రంలో ఆదివారం జరిగిన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు జన్మదిన వేడుకల్లో భాగంగా సంతనూతల పాడు మాజీ సర్పంచ్ బాపట్ల పార్లమెంట్ టిడిపి ఎస్సీ సెల్ రంపతోటి అంకారావు కలసి మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులకు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, సంతనూతలపాడు చెన్నకేశవ స్వామి ఆలయ డైరెక్టర్ అనాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో దామచర్ల సత్య

కొండపి, మేజర్‌న్యూస్: మండలంలోని నేతివారి పాలెం గ్రామంలో ఆదివారం నేతి కోటేశ్వరరావు సుప్రజల కుమారుడు వెంకట ముకేశ్ వివాహ వేడుకలో రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యలమంద నాయుడు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం నాడు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కూటమి నేతలతో కలిసి నియోజకవర్గంలోని 103 మంది లబ్ధిదారులకు రూ. 70,42,365లు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందిస్తూ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నదని కొనియాడారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం సహాయనిధి ద్వారా అర్హులైన పేదలకు ఆర్థిక సహాయం అందడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయని, ముఖ్యంగా వైద్య రంగంలో అందుబాటులో ఉన్న ఈ సేవలు అనేక కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నాయని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణం ఈ నెల 15వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు మాట్లాడతూ, ప్రభుత్వం అందిస్తున్న సహాయం తమ జీవితాల్లో కొత్త ఆశలను నింపిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా పేదల ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటుందని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతి నిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సినీ పరిశ్రమలో వివాదం త్వరగా ముగియాలి

## ఫైట్ మాస్టర్స్ రామ్-లక్ష్మణ్ ఆకాంక్ష

చీరాల, మేజర్‌న్యూస్: తెలుగు సినీ పరిశ్రమలో ప్రముఖ ఫైట్ మాస్టర్స్‌గా పేరుపొందిన రామ్-లక్ష్మణ్, సినీ కార్మి కులు మరియు నిర్మాతల మధ్య కొనసా గుతున్న వివాదం త్వరగా పరిష్కారం కావాలని ఆశిస్తున్నాం అన్నారు. ఆదివారం వారు చీరాల పేరాలలో ఉన్న ధ్యాన కేంద్రంను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమలో తలెత్తిన సమస్య సాఫీగా ముగిసి, అందరూ మళ్లీ ఒక్కటిగా పనిచేయాలని కోరుకుం టున్నాం అన్నారు. కార్మికులు, నిర్మాతలు ఇద్దరూ సినీ పరిశ్ర మకు రెండు కళ్లంత ముఖ్యమైన వారని ఒకరు లేకపోతే మరొకరు అసంపూర్ణం అన్నారు. అందువల్ల ఈ వివాదం త్వరగా పరిష్కరించుకోవడం పరిశ్రమ అభివృద్ధికి అత్యవ సరం అని వారు అభిప్రాయపడ్డారు. అలాగే, మానవ జీవితానికి ఆధ్యాత్మిక ధ్యానం ఎంతో అవసరమని రామ్ లక్ష్మణ్ పేర్కొన్నారు. శరీరానికి ఆహారం ఎంత అవసరమో, మనసుకు ఆధ్యాత్మిక ధ్యానం అంతే అవసరం. ధ్యానం మనలో సహనాన్ని సమతౌల్యాన్ని పెంపొందిస్తుంది.



ఇలాంటి పరిస్థితుల్లో మనకు శాంతి, పరిష్కారం దొరక డానికి ఇది దోహదపడుతుంది అని చెప్పారు. ప్రస్తుతం వారు అఖండ-2, రాజాసాబ్, విశ్వంభరా, పెద్ది వంటి భారీ చిత్రాలకు ఫైట్ మాస్టర్స్‌గా పనిచేస్తున్నట్లు వెల్లడి ంచారు. ప్రేక్షకుల కోసం అద్భుతమైన యాక్షన్ సన్నివే శాలను అందించేందుకు మా బృందం కష్టపడు తోం ది. సినిమాలు కేవలం వినోదం మాత్రమే కాదు, మానవ భావోద్వేగాలను కలిపే శక్తి కలిగిన వేదిక. అందుకే నిర్మాత లు, కార్మికులు కలిసి పనిచేయడం చాలా ముఖ్యం అని రామ్ లక్ష్మణ్ అన్నారు. సినీ పరిశ్రమలో సమగ్ర వాతావ రణం నెలకొని, అందరికీ లాభం చేకూరే విధంగా ఈ వివాదం త్వరగా ముగియాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధి గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్ట పాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ నిర్వహించగా పూజా కార్యక్రమంలో దేవస్థానం కార్యని ర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసింహాబాబు కుటుంబ సభ్యులు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, పలువురు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీక రించారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో స్వామివారికి భక్తులతో కలిపి మేళతాళాలు ప్రదక్షిణలు చేసి మహానైవేద్యం సమర్పించి పూజలు చేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇఓ ప్రత్యేక ఏర్పాట్లుచేసి వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజు నరసింహబాబు కుటుంబ సభ్యులు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, స్థానికులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మ సన్నిధిలో పూజల్లో గంగసాని


పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో వెలిసి ఉన్న గంగమ్మ అమ్మవారి తిరుణాల మహోత్సవం సందర్భంగా దేవస్థానంలో ఆదివారం జరిగిన ప్రత్యేక పూజల్లో వైయస్సార్‌సీపీ పామూరు మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



గంగమ్మ దేవస్థానం నిర్వాహకులు గంగసాని హుస్సేన్ రెడ్డిని దేవస్థానంలో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. జడ్పీటీసీ సభ్యులు చప్పిడి సుబ్బయ్య, రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయభాస్కర్ రెడ్డి, గంటా రమణయ్య, దాసరి సత్యం, పేరం కొండారెడ్డి, సీతనబోయిన పెద్దన్న, గంటా మధు, ఒంటెరు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో జంకె

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని రాయవరం గ్రామంలో గాయం ఏడుకొండలు కుమారుడు లక్ష్మీ కుమార్ రెడ్డ, కావ్యల వివాహ వేడుకల్లో ఏపీఐఐసీ మాజీ చైర్మన్, నెల్లూరు వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు మార్కాపురం మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## వికలాంగులకు ట్రై సైకిళ్లు అందజేసిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని కంభం మం డలం తురిమెళ్ల గ్రామానికి చెందిన వికలాంగులు షేక్ దస్తగిరి(60), మామిళ్ళ కోటయ్య(65) వారికి ట్రై సైకిళ్లను గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పార్టీ కార్యాలయం వద్ద అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వికలాంగులు సులభంగా సంచరించేందుకు, స్వయం ఆధారంగా జీవించేందుకు వీలుగా ట్రై సైకిళ్లను అందజేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది వికలాంగులకు సహాయం అందించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రామచంద్రా రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.







# అభిమానుల కోలాహలం నడుమ

# మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పుట్టినరోజు వేడుక

ఉమ్మడి ప్రకాశం జిల్లాల నుంచి భారీగా తరలివచ్చిన అభిమానులు

పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించిన శిద్దా రాఘవరావు, శిద్దా సుధీర్‌కుమార్

గోల్డెన్ గ్రానైట్ మేనేజర్ ఏ.గిరి, జిల్లా ఆర్యవైశ్య సంఘం, జ్యోతి గ్రానైట్స్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్


ఒంగోలు, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి శిద్దా రాఘవరావు పుట్టినరోజు వేడుకలు, మనవడు విహాన్ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా జరిగాయి. గోల్డెన్ గ్రానైట్ ఏ.గిరి ఆధ్వర్యంలో పుట్టినరోజు ఏర్పాట్లు మిన్నంటాయి. శుభాకాంక్షలు తెలిపేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లాల నుంచి అభిమానులు భారీగా తరలివచ్చారు. శిద్దా రాఘవరావు దంపతులకు, శిద్దా సుధీర్‌కుమార్‌లకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభం, మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. అనంతరం అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ క్షేత్రంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోల్డెన్ గ్రానైట్ గిరిబాబు, జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను శిద్దా రాఘవరావు దంపతులు కట్ చేసి అభిమానులు ఏర్పాటు చేసిన కలువ పూల గజమాలను స్వీకరించారు. గోల్డెన్ గ్రానైట్ ఏ.గిరి బాబు, కాట్రగడ్డ రమణయ్య ఏర్పాటు చేసిన సేవా కార్యక్రమాలు అందరి మన్ననలు పొందాయి. చీమకుర్తికి బాష వృద్ధాశ్రమానికి దుప్పట్లు, ఎస్.కె.ఆర్ బధిరుల పాఠశాల విద్యార్థుల కాస్మోటిక్స్, ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన పథకానికి కుకింగ్ గ్యాస్ ఏడాది ఖర్చు, మునిసిపల్ కార్మికులకు ఏప్రాన్, చేతి గ్లౌజ్‌లు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మొక్కలు పంపిణీ, నోట్ బుక్స్ పంపిణీ దర్శిలో మునిసిపల్ కార్మికులకు అన్నదానం, గొడుగులు పంపిణీ, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఒంగోలు ఉమా మనోవికాస కేంద్రంలో విద్యార్థులకు అన్నదానం, బొమ్మరిల్లులో చిన్నారులకు అన్నదానం నిర్వహించి శిద్దా రాఘవ రావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ తమ దాతృత్వం చాటుకున్నారు. జిల్లా అంతటా ఆర్యవైశ్య సంఘాలు పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు.




ఉమ్మడి ప్రకాశం జిల్లాలకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు పల్లపోతు వెంకటేశ్వర్లు, రావూరి కాశీ రంగ జనార్ధన్ రావు, జలదంకి కృష్ణారావు, బొగ్గవరపు సుబ్బారావు, కొత్తురి శ్రీ రంగ నాయకులు, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి చినిగేపల్లి సురేష్, గునుపూడి భాస్కర్, చలువాది బదరీ నారాయణ,కోట హనుమంతరావు, మండల ఆర్యవైశ్య నాయకులు, వాసవి మహిళలు, చీమకుర్తి ఆర్యవైశ్య మహిళలు, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ప్రకాశం జిల్లా గ్రానైట్ అసోసియేషన్ ప్రతినిధులు అజీమ్, మండవ శ్రీను, మండవ గోపి, మన్నం ప్రసాద్, గొట్టిపాటి రాఘవ, బొమ్మిసెట్టి కిరణ్, గ్రంథి శ్రీహరి, నూకల సురేంద్ర, నూకల సుబ్రమణ్యాం, చలగండ్ల హనుమంతరావు, యడవల్లి రామబ్రహ్మాం, మన్నం ప్రసాద్, మారం వెంకరెడ్డి, అంకారావు, డా.జవహర్‌లు శుభాకాంక్షలు తెలిపారు. ముండ్లమూరు, తాళ్లూరు, దొనకుండ, కురిచేడు, దర్శి ప్రాంతాలకు చెందిన శిద్దా అభిమానులు పాల్గొన్నారు. తమ నాయకుడి పుట్టినరోజు వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

**ఒంగోలులో..**

మాజీమంత్రి శిద్దా రాఘవ రావు జన్మదిన వేడుకలు సందర్భంగా ఒంగోలులో నివాసంలో వైభవంగా నిర్వహించారు. జ్యోతి గ్రానైట్ సి.ఓ.ఓ ఎం.శివరాం ఆధ్వర్యంలో భారీ కేక్, బల్లికురవ లక్ష్మి గ్రానైట్ మేనేజర్ ఉప్పుటూరి కృష్ణారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్ కుమార్ దంపతులు కట్ చేశారు. ఒంగోలు కు చెందిన ప్రముఖులు, శిద్దా బాలాజీ, శిద్దా సురేష్, శిద్దా భరత్, టి.అరుణ, గుమ్మడి సాయిబాబు, గుప్తాస్ వీరబాబు, ప్రణీత్, రంగ మన్నార్, గ్రంథి కార్తీక్ అద్దంకి మురళీ కృష్ణ, గ్రంథి కార్తీక్, చలువాది హనుమంతరావు, రావిపూడి లక్ష్మి నారాయణ, ఇస్కాన్ ప్రతినిధులు, గ్రానైట్ సంస్థలకు చెందిన ప్రముఖులు, న్యాయవాదులు, వైద్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలు వల్లూరు అమ్మ దేవస్థానం, టీటీడీ, శ్రీ ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు శిద్దా రాఘవ రావు దంపతులకు వేద ఆశీస్సులు అందించి స్వామి వారి,అమ్మవారి శేష వస్త్రాలు అందజేశారు.



## వగ్గంపల్లిలో వైభవంగా గంగమ్మ తల్లి తిరునాళ్ల



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వగ్గంపల్లి గ్రామంలో వెలసి ఉన్న గంగమ్మ తల్లి అమ్మవారి 16వ తిరునాళ్ల మహోత్సవం ఆదివారం భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగాయి. తెల్లవారు జామున పంచామృతాభిషేకంతో అమ్మవారిని అలంకరించి, ఉత్సవమూర్తిని కనకతప్పట్లతో మేళతాళాలతో గ్రామమంతా ఊరేగించారు. ఈ క్రమంలో మహిళా భక్తులు ప్రతి ఇంటి వద్దకు చేరుకుని అమ్మవారికి మంగళహారతులు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి వారి పోసే ఆనవాయితీని నిర్వహించారు. తదుపరి దేవస్థానం వద్ద మహిళా భక్తబృందం అమ్మవారికి పొంగల్ సమర్పించగా ఆలయ అన్నసత్రంలో వ్యవస్థాపక ధర్మకర్తలు జాజుల గురవమ్మ చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి భక్తులకు అన్నదానం ప్రారంభించారు. పెద్ద ఎత్తున భక్తులు మొక్కుబడులు తీర్చుకుని, పొంగళ్ళు సమర్పించారు.

## ఆత్మ రక్షణకు ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలి : సిఐ, ఎస్ఐ



పొదిలి, మేజర్‌న్యూస్: ఆత్మరక్షణకు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కరాటే నేర్చుకోవాలని సిఐ టి వెంకటేశ్వర్లు, ఎస్సై వి వేమనలు అన్నారు. ఆదివారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సీనియర్ కరాటే మాస్టర్ వడ్డే వేణు ఆధ్వర్యంలో చిన్నారులకు ఏర్పాటుచేసిన కరాటే ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థి దశ నుండే తమ పిల్లలు కరాటే నేర్చుకునే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. అనంతరం చిన్నారులకు కరాటే శిక్షణ ఏర్పాటు చేసిన కరాటే మాస్టర్ వడ్డే వేణును వారు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వివిధ బెల్ట్ టెస్టుల్లో సత్తా చాటిన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు.

## ఘనంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవన్ జన్మదిన వేడుకలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర భారతీయ జనతాపార్టీ నూతన అధ్యక్షుడు మాధవన్‌కి పుట్టినరోజు వేడుకలు పట్టణం అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు ఆధ్వర్యంలో కేక్‌కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శాసనాల సరోజిని, కృష్ణారావు, పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు, జనరల్ సెక్రెటరీ సతీష్ రామకృష్ణ, ప్రవీణ్ దాస్ సుబ్బారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నదాతల అభ్యున్నతికి కృషి చేయాలి

**మొదటి పేజీ తరువాయి**

రంగనాయకులు, డైరెక్టర్లుగా ఆసోది కోమలి, గడ్డం సుబ్బారావు.

కారంచేడు పిఎసిఎస్ చైర్మన్‌గా పోతిని నాగేశ్వరరావు, మైలా బ్రహ్మయ్య, రామవరపు వెంకటేశ్వర్లు.

కుంకలమర్రు పిఎసిఎస్ చైర్మన్‌గా ఇండ్లమూడి బంగారు బాబు, కొత్త రెడ్డి వీరయ్య, కడియం రాంబాబు.

కొడవలివారిపాలెం పిఎసిఎస్ చైర్మన్‌గా కోసరాజు సునీల్, కొడవలి శ్రీనివాసరావు, నెల్లూరు శ్రీనివాసరావు.

అడుసుమల్లి పిఎసిఎస్ చైర్మన్‌గా పోపూరి శ్రీనివాసరావు, అన్నవరపు శ్రీనివాసరావు, మూకిరి వెంకట సుబ్బయ్య.

# ఆపద అంటే నేనున్నా అంటూ భరోసా ఇచ్చే వ్యక్తి ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని కొండు బోట్లవారిపాలెం నుండి పిన్నిబోయినవారి పాలెం కాలువ శనివారం తెల్లవారుజామున గండిపడగా వెంటనే ఈ విషయాన్ని రైతుల ద్వారా విషయం తెలుసుకున్న నీటి సంఘం ప్రెసిడెంట్ మద్దిబోయిన సోమరాజు వెంటనే వెళ్లి పరిశీలించి బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ రాజు ఎమ్మెల్యే సూచనలతో సంబంధిత అధికారులు కలుపుకొని వెంటనే గండి పూడ్చడం గండి పూడ్చి గోప్ప మనస్సు ఎమ్మెల్యే చాటుకున్నారని నీటి సంఘం ప్రెసిడెంట్ మద్దిబోయిన సోమరాజు అన్నారు. ఈ సందర్భంగా మద్దిబోయిన సోమరాజు మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో పంట కాలువలను అసలు పట్టించుకోలేదని రైతులకు నీరే విడుదల చేయలేదని రైతులు నీరు లేక పంట పొలాలు బీడు బారిన పరిస్థితులు చూసామన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో సకాలంలో నీటి విడుదల చేయడం జరిగిందని, రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేయడం జరిగిందని, అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు డబ్బులు జమ చేయడం జరిగిందని, ఎవరి హయాంలో కాలువలు బాగుపరిచారు రైతులు అందరూకి తెలుసు అని, కొంతమంది వైసీపీ నాయకులు పూర్తి సమాచారం తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు మానుకోవాలని హెచ్చరించారు. సమస్య తెలియపరచగానే స్పందించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజుకి, సంబంధిత అధికారులకు కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.







# పబ్లిసిటీ పిచ్చితో పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ



**మొదటి పేజీ తరువాయి** రంగాన్ని నిర్వీర్యం చేశారని, కనీసం రైతులకు సరైన గోనె సంచులు ఇవ్వలేక చిల్లులు పడ్డ గోనె సంచులు ఇచ్చారని దుయ్యబట్టారు. గత 5 ఏళ్లలో వేలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి జగన్‌రెడ్డి ముఖ్యకారణమని, జగన్ పబ్లిసిటీ పిచ్చితో పట్టాదారు పాసుపుస్తకాలపై కూడా తన బొమ్మ వేసుకున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం రాజముద్రతో రైతులకు కొత్త పాస్ పుస్తకాలు ఇస్తున్నామని, రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటోందని మంత్రి డాక్టర్ డోలా స్వామి, మార్కెట్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య తెలియజేశారు.



# ఏలూరి కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన





**మొదటి పేజీ తరువాయి** నుంచి సాయంత్రం 4 గంటల వరకు క్యాంపు కొన సాగింది. ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయ ప్రతినిధులు భారీ ఏర్పాట్లతో పాటు భోజన సదుపాయం కల్పించారు. ఉదయం 8 గంటలకే ప్రజలు పెద్ద ఎత్తున బారులు తీరారు. తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు తొండెపు ఆదినారాయణ, సీనియర్ నాయకులు కామేపల్లి హరిబాబులు మాట్లాడారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరు కంటి సమస్యతో బాధపడకూడదని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి నిరంతరం ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా ప్రజా సేవకుడిగా ప్రజలకు ప్రతినెల వైద్యం అందిస్తూ వైద్య ప్రదాతగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రజాసేవకు అంకితమై ప్రజల మెచ్చిన నాయకుడిగా ఎమ్మెల్యే ఏలూరి ఎదిగారని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో మార్టూరు మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, నల్లపునేని రంగయ్య చౌదరి, సీనియర్ నాయకులు రాయపాటి సీతయ్య, తారక రామారావు, సాంబయ్య, పోపూరి శ్రీనివాసరావు, శివనాగేశ్వర రావు, అడుసుమల్లి శ్రీనివాసరావు, కోటా కృష్ణ, గోరంట్ల శ్రీనివాసరావు, సుబ్బయ్య, మందపాటి అంజయ్య, శరత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పంగులూరు, మేజర్ న్యూస్: మోటార్ సైకిల్ పై వెళ్తూ అడ్డ రోడ్డు దాటుతుండగా ఇన్నోవా కారు ఢీకొనడంతో అక్కడికి అక్కడే వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని అలవలపాడు జాతీయ రహదారి వద్ద జరిగింది. జే పంగులూరు ఎస్సై వినోద్ బాబు అందించిన సమాచారం మేరకు రేణింగివరం గ్రామంలోని జాతీయ రహదారిపై అలవలపాడు అడ్డరోడ్డు దగ్గరలో జరిగిన ప్రమాదంలో ఇంకొల్లు మండలం హనుమోజిపాలెం గ్రామానికి చెందిన అత్తులూరి ధనుంజయరావు తన భార్య మహోన్నతి తో మోటార్ సైకిల్ పై కొరిసపాడు మండలం బొడ్డువానిపాలెం గ్రామంలో బంధువుల వివాహ వేడుకకు హాజరు అయ్యి అక్కడి నుండి తిరిగి ఇంటికి వెళ్ళు క్రమంలో



అలవలపాడు అడ్డరోడ్డు వద్ద రోడ్డు దాటు క్రమంలో ఇన్నోవా కారు ఢీకొనడంతో తీవ్ర గాయాల పాలైన ధనుంజయరావు అక్కడికక్కడే మృతి చెందారు. అతని భార్యకు రక్త గాయాలు కాగా ఆమెను చికిత్స నిమిత్తం 108అంబులెన్స్‌లో ఒంగోలు వెంకట రమణ ఆసుపత్రికి తరలించారు. మృతుడు ధనుంజయ రవు చీరాల మండలం ఇపురుపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ టీచర్ గా పని చేస్తున్నట్లు మృతునికి ఒక కుమారుడు ఉన్నట్లు తెలిపారు. జే పంగులూరు ఎస్సై వినోద్ బాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్నికల వాగ్దానాలను నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ప్రకటించిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తున్నదని గౌడ సంఘం నాయకులు వాకా ఆనంద శేషుబాబు,అనగాని ఏడు కొండలు అన్నారు.ఆదివారం మండల కేంద్రమైన భట్టిప్రోలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్దనున్న నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో మండల పరిధిలోని గౌడ సంఘం నాయకులు,గీత కార్మికులు పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 2014-19 మధ్యకాలంలో వెనుకబడిన వర్గాలకు ఆదరణ పథకం ప్రవేశపెట్టి ఆదుకున్నారన్నారు.2018-19 ఆర్థిక సంవత్సరంలో కల్లుగీత కార్మికులకు ఆర్థిక చేయూత కోసం టిడిపి ప్రభుత్వం రూ 70 కోట్లు బడ్జెట్ కేటాయించిందన్నారు.15 మంది సభ్యులతో గ్రూపులను ఏర్పాటు చేసి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించిందని అందులో 50 శాతం సబ్సిడీతో 30 లక్షల వరకు రుణాలు ఇచ్చి సొంత కాళ్లపై నిలబడేలా చేసిందని వారు అన్నారు.50 సంవత్సరాలు దాటిన గీత కార్మికునికి రూ 2000లు పింఛన్ అందించిందని, ప్రస్తుతం రూ 4000 లు అందిస్తున్నారని వారు పేర్కొన్నారు.ప్రతి ఐదేళ్లకోసారి కలు పాలసీని పునరుద్ధరించేలా ఏర్పాటు చేసిందని,దీనివల్ల రాష్ట్రంలోనే 1.06 లక్షల గీత కార్మికులకు ఏటా రూ 3.43 కోట్ల లబ్ధి కలుగుతుందన్నారు.బీసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అడుగులేస్తుందని ఎన్నికలకు ముందు బీసీలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు.గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం గా 340 మద్యం షాపులు కేటాయించి ఆర్థిక బలోపేతానికి కోటమి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి సుబ్బారావు,బుర్ర షరాబంది ,ఎరగల సాంబయ్య, వాకాపారావు,వాక శ్రీనివాసరావు, గుర్రం శ్రీనివాస్ రావు, యార్లగడ్డ పాండురం గారావు పలువురు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## ఆర్‌జెడి పద్మకు ఎయిడెడ్ ఎంప్లాయిస్ నాయకులు వినతి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఎయిడెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గారపాటి పుష్పరాజు ,ప్రధాన సలహాదారుడు మురళీకృష్ణ , రాష్ట్ర ట్రెజరర్ పాటిబండ్ల లాబాను, ఒంగోలు ఏబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ వాణి మాట్లాడుతూ గ వర్నమెంట్ జూనియర్ కళాశాలలో మాదిరిగాఎయిడెడ్ జూనియర్ కళాశాలలో చదివే పేద విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని అలాగే ఉచిత పాఠ్య పుస్తకాలను ఎయిడెడ్ కళాశాలలో చదివే పేద విద్యార్థులకు కూడా ఇవ్వాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది. జోన్ 3 ఇంటర్మీడియట్ రీజినల్ జాయిన్ డైరెక్టర్ జే.పద్మ ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఎయిడెడ్ కళాశాలలో చదివే పేద విద్యార్థులకు ఈ ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకాలను రెండింటిని అమలు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గారపాటి పుష్పరాజ్, రాష్ట్ర అధ్యక్షుడు, పాటిబండ్ల లాభాను ట్రెజరర్, మురళీకృష్ణ చీఫ్ అడ్వైజర్, జిజెఎల్ఏ రాష్ట్ర నాయకులు వి.రవి తెలిపారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ, హైదరాబాద్ క చెందిన అవిస్ హాస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో భవాని సెంటర్ నందుగల అహ్మద్ స్పెషాలిటీ క్లినిక్ వద్ద వెరికోస్ వేన్స్ ఉన్నవారికి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆదివారం ఉదయం ప్రారంభమైన ఈ శిబిరం మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగింది. 75 మంది పేషెంట్లు హాజరు కాగా అవిస్ హాస్పిటల్ డాక్టర్ కావ్య, సహాయక సిబ్బంది తమ అమూల్యమైన సేవలు అందించడం జరిగినది.అవసరమైన వారికి కొన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్ని కామేశ్వరరావు, శ్రీనివాసరావు, సంధి రెడ్డి శ్రీనివాసరావు, మహమ్మద్ రఫీ, మల్లాది శ్రీనివాస్ రావు, చప్పిడి వీరయ్య, పి పువ్వాడ రామకోటేశ్వరరావు, డాక్టర్ ఖాజావలి, లెవీ ప్రసాద్, అంజాద్ భాష, మహమ్మద్ రఫీ, చండూరి మురళి, శ్రీనివాస ప్రసాద్, శ్రీధర్ పాల్గొన్నారు. ఉచిత వైద్య శిబిరం ముగిసిన తర్వాత రోటరీ క్లబ్ సభ్యులు డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ల పరిశీలన తర్వాత అవసరమైన వరకు మందులు ఉచితంగా అందించినట్లు రోటరీ అధ్యక్ష కార్యదర్శులు బాచిన శివధర పూర్ణచంద్రరావు, అలహరి ప్రసాద్ తెలిపారు. ఆరోగ్యశ్రీ, పథకం కింద వైద్యం చేయడం జరుగుతుందని తెలియజేసారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం




ఒంగోలు, మేజర్‌న్యూస్: పట్టణంలోని డి6 ఫంక్షన్ హాల్ నందు ఘనముగా జరిగినది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా డిస్టిక్ట్316హెచ్ గవర్నరు చందోలు హరిప్రసాద్ గారు మరియు ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్‌గా మల్టిపుల్ మాజీ చైర్మన్ శాంతి పాల్గొని నూతన సభ్యులను ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షునిగా పార్థసారథి, సెక్రటరీగా లక్ష్మణ స్వామి, కోశాధికారిగా నందకుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. క్లబ్ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన పార్థసారధి మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో క్లబ్ సేవా కార్యక్రమాలు, సమాజ సేవ తదితర విషయాలలో సభ్యుల సహకారంతో ముందుకు తీసుకెళుతానని సమాజంలోని మంచి వ్యక్తులు అందరూ క్లబ్ సభ్యులుగా నమోదై సమాజానికి విరివిగా సేవలందించాలని తెలిపారు. క్లబ్ వైస్ ప్రెసిడెంట్‌గా మిరియాల కృష్ణమూర్తి, వంకదార సతీష్, గోపి కిషోర్ మరియు క్లబ్ జాయింట్ సెక్రెటరీ గా విజయ్ కుమార్, క్లబ్ జాయింట్ ట్రెజరర్‌గా జీవి సత్యనారాయణ, క్లబ్ డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ఎస్.వెంకటేశ్వర్లు, చలువాది శ్రీహరి, చిట్టెం రెడ్డి శ్రీనివాసరెడ్డి, నయనాల రామకృష్ణ, బొమ్మల శ్రీనివాసరావు అతిథులుగా పాల్గొనినారు. క్లబ్ ఫౌండర్ కూరపాటి రమేష్, క్లబ్ పూర్వ అధ్యక్షులు పల్లపు సుబ్బయ్య, గోపాల్, తమ్మన ఆంజనేయులు, పబ్బిశెట్టి జనార్ధన్, నవీన్, ఈదర వెంకటేష, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





## 17వ రోజు కామాక్షమ్మ శ్రావణమాస పూజలు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు శ్రావణమాసం 17 వ రోజు ఆదివారం శిరం పూర్ణచంద్ర రావు-పద్మా వతి దంపతుల గృహములో శుక్రవారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి ఆధ్వర్యంలో కామాక్షి అమ్మవారి అర్చన మరియు పాదారవింద శతకము,పారాయణ, సత్సంగం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ కుమారి మాట్లాడుతూ రుద్రకోటి,కామకోటి, పుణ్యకోటి క్షీరసాగర మధనం తర్వాత మహావిష్ణువుని అమ్మ చూసి నీవు నల్లగా ఉన్నావని హేళన చేస్తుందని తెలిపారు. నేను చాలా అందంగా ఉన్నానన్నారు. అప్పుడు మహా విష్ణువుకు కోపం వచ్చి అంద విహీనం నీవు అవ్వాలి అనడంతో ఆరూపంగా మారిపోయిందని అరుణ కుమారి తెలిపారు. పరుగున కామాక్షి అమ్మ చెంతకు వెళ్ళి జరిగిన విషయాన్ని విన్నవించింది. పరవాలేదు నా ఎడమ పక్కన కొలువై ఉండు నాకు సమర్పించిన కుంకుమ నీకు రాస్తారు, నీరూపం నీకు వస్తుంది అని కామాక్షమ్మ తెలియజే స్తుందన్నారు. కార్యక్రమంలో మాటూరు స్వరూప, గృహలక్ష్మి,మద్దుల నలిని, ఎండూరి సూర్యప్రభ,దర్శి శశికళ,టి వాణి, కొల్లూరు సుచిత్ర, అంజ నాదేవి,కొమ్మూరి సీతామహాలక్ష్మి,రేచూరి మల్లేశ్వరి, కొమ్మూరు రమాదేవి, పెనుగొండ నాగరాజకుమారీ,కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## 13న సంయుక్త కిసాన్ మోటార్ సైకిల్స్ ప్రదర్శన



ఒంగోలు, మేజర్‌న్యూస్: బ్రిటిష్ సామ్రాజ్య వాధాన్ని భారతదేశ నుండి తరిమి కొట్టడానికి ఆనాడు (83 సంవత్సరాల క్రితం) జాతీయ కాంగ్రెస్ క్విట్ ఇండియా పిలుపునిచ్చింది. ఆస్ఫూర్తితో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్‌లకు కట్టపెట్టే మోడీ విధానాలను దృష్టిలో ఉంచుకొని క్విట్ కార్పొరేట్ నినాదంతో సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్లు కలిపి పిలుపునిచ్చాయని దాని ప్రకాశం జిల్లాలో శక్తివంతంగా అమలు చేస్తామని ఎస్కేఎం ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు పిలుపుని చ్చారు. ఈ సమావేశానికి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జి.జయంతి బాబు అధ్యక్షత వహించారు. సమావేశం చర్చించి క్రింది నిర్ణయాలు చేయడం జరిగింది. 1. క్విట్ ఇండియా నినాదంతో ఈనెల 13వ తేదీ ఒంగోలు మినీ స్టేడియం నుండి అద్దంకి బస్టాండ్ వరకు ట్రాక్టర్లు, మోటార్ సైకిల్స్ ప్రదర్శన నిర్వహించాలని ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో చిట్టి పాటి వెంకటేశ్వర్లు, (అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), కోడూరు హనుమంతరావు(ఎ ఐకెఎంఎస్), రైతు కూలీ సంఘం ఆంధ్ర ప్రదేశ్ జిల్లా కార్యదర్శి కె.లలిత కుమారి కాంగ్రెస్ రైతు విభాగం నుండి కొండ్రు గుంట సుబ్బారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.వి.కొండారెడ్డి, కాంగ్రెస్ నాయకులు షేక్ సైదా, ఇరిగినేని వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## వల్లూరమ్మ దేవస్థానానికి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కొటేషన్లు ఆహ్వానం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని శ్రీ వల్లూరమ్మ వారి దేవస్థానమునకు సంబంధించిన ఫిక్స్‌డ్ డిపాజిట్ మీద అత్యధిక వడ్డీ రేటు కొరకు బ్యాంకర్లు నుండి కోటేషన్లు కోరబడుచున్నవి. ఈ నెల 18వ తేది ఉదయం 11గంల వరకు స్వీకరించబడును. ఆసక్తి కలిగిన బ్యాంకులు కోటేషన్లు ఇవ్వవలసినదిగా కోరుచున్నాను. పూర్తి వివరాలకు ఫోన్ నెం.7013429148లను సంప్రదించాలని ఆలయ కార్యనిర్వహణాధికారి కోరారు.



## నగర టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నిక

### - అధ్యక్ష, కార్యదర్శులుగా ఎస్.కె ఖాసిం, ఎస్.కే అల్తాఫ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగర టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం స్థానిక ఖాసిం బిల్డింగ్‌లో జరిగినది. ముందుగా ఒంగోలు నగర టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం రాష్ట్ర సీనియర్ నాయకులు టెక్స్ టైలర్ ఎస్.కె.హుస్సేన్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ టైలర్స్ సంక్షేమానికి వారి సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం తమ వంతు ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. టైలర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజా ప్రతిని ధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇంకా కార్యవర్గంలో ఉపాధ్యక్షులుగా బి.శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా సి.హెచ్.సురేష్, కోశాధికారి ఎన్. బాల చైతన్యలతోపాటు సభ్యులను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో టైలర్స్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు ఒంగోలు నగర టైలర్స్ కార్యవర్గ సభ్యులు ఎస్.సందీప్, ఎస్కే జానీ, ఎస్కే రహమాన్, మాజీ అధ్యక్షులు ఎస్కే సుభాని తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో చీరలు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం వృద్ధాశ్రమంలో వృద్ధులకు చీరల పంపిణీ చేస్తూ సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం జిల్లెలమూడి రమాదేవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సేగ్గం శ్రీనివాసరావు, మాధవ్ తన కృషి, నాయకత్వం ద్వారా పార్టీని బలోపేతం చేస్తున్నారు. ఆయురారోగ్యాలతో సుస్థిర ఆరోగ్యం కలిగి, ప్రజాసేవలో మరెన్నో ఉన్నత స్థానాలు అధిరోహించాలని మనసారా కోరుకుంటున్నాను అని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు శివారెడ్డి, కృష్ణారెడ్డి, జెనరల్ సెక్రటరీ అమరసింహ, శివాజీ, బొద్దులూరి ఆంజనేయులు, తోగంటి శ్రీనివాసరావు, దండు శ్రీనివాసరావు, కాటా రాధా, నాగేంద్ర యాదవ్, హరికృష్ణ, సీతారామయ్య, రాజేష్, పొద అపర్ణ, అనిల్, శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు మెచ్చిన నాయకుడు ఎరిక్షన్‌బాబు







పుల్లలచెరువు,మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ గూడూరి ఎరిక్షన్‌బాబు రాజకీయాలలోకి వచ్చిన తర్వాత ఎరిక్షన్‌బాబు అంటేనే అందరివాడు అని చెప్ప వచ్చు.కార్యకర్తలను, నాయకులను ఉద్దేశించి ఎవరికి ఏ కష్టం వచ్చినా, నేను మీకు అండగా ఉంటానని తెలియజేసిన గొప్ప నాయకుడు ఎరీక్షన్ బాబు. యర్రగొండపాలెం నియోజకవర్గస్థాయిలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన నాయకులకు గాని, కార్యకర్తలకు గాని, ఎలాంటి ఏచిన్న ఇబ్బంది కలిగిన పూర్తిస్థాయిలో వారికి అండగా ఉంటూ యర్రగొండపాలెం నియోజకవర్గస్థాయిలోని కార్యకర్తలు, నాయకులును ఏకతాటిపై తీసుకువచ్చి పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తి గూడూరి. పార్టీ అధికారంలో లేనప్పుడు కష్టపడి పనిచేసిన ప్రతి నాయకుడును, కార్యకర్తను తప్పక గుర్తుపెట్టుకుని తగిన న్యాయం చేస్తున్న మంచి నాయకుడు ఎరీక్షన్ బాబు. నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలను, నిరంతరము సందర్శిస్తూ, కార్యకర్తలకు, నాయకులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై స్పందిస్తూ నియోజకవర్గంలో ప్రస్తుతం 'ఎరీక్షన్' అంటేనే అందరివాడు అనిగర్వంగా చెప్ప వచ్చు. నియోజకవర్గ అభివృద్ధి తాను ఓటమిపాలైన 15 సంవత్సరాలు ఏలినా కాంగ్రెస్, వైసీపీ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు చేయలేని అభివృద్ధి కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే చేసి చూపించిన ఈ ప్రాంతఅభివృద్ధి ప్రధాత గూడూరి ఎరీక్షన్‌బాబు. నియోజకవర్గంలో గుంతలు లేని రోడ్లు నిర్మాణం, సీసీ రోడ్లు,విద్యార్థులకు నూతన వసతి గృహాలు, నూతన విద్యుత్ సబ్‌స్టేషన్‌లకు శంకుస్థాపనఇలా చెప్పుకుంటూ పోతే ఆయన చేసిన అభివృద్ధి చాలనే ఉంది.

**ప్రజలకు సంక్షేమం పథకాలు అందించడమే ధ్యేయం**

కూటమి ప్రభుత్వం వచ్చి ఒక ఏడాది కాలంలో ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటు వస్తున్నాడు.ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నియోజకవర్గ ప్రజలకు అందించడంలో ఎరీక్షన్‌బాబు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్ప వచ్చు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్,తల్లికి వందనం, అన్నదాతకు రైతు భరోసా,విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుక, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలులో ఏరీక్షన్ బాబు కీలకంగా వ్యవహరిస్తున్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వారి సంక్షేమ పథకాలను అందేవిధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి గొప్ప నాయకుడు ఎరీక్షన్ బాబు.

**సహాయంలో కర్ణుడు ఎరీక్షన్ బాబు..**

నియోజకవర్గంలో ఎంతోమంది ప్రజలు నానా విధములైన అనారోగ్యము చేత హాస్పిటల్ ఉన్న వారికి తాను ఉన్నానంటూ ఒక భరోసా ఇచ్చి వారిని పరామర్శించి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి నగదు సహాయం అందించిన సహృదయనేత గూడూరి ఎరీక్షన్ బాబు. ఇలాంటి నాయకుడిని ప్రజలు తమ గుండెల్లో గూడు కట్టి పూజిస్తున్నారు. ప్రజల క్షేమం, సంక్షేమం, పల్లెలు అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేస్తున్న ప్రజల మనిషి గూడూరి ఎరీక్షన్ బాబుని ఎలాగైనా 2029 ఎన్నికల్లో యర్రగొండపాలెం ఎమ్మెల్యేగా గెలిపిస్తామని నియోజకవర్గ ప్రజలు తమ మనసులో మాటలు బహాటముగానే అంటున్నారు.



# అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

## ఎమ్మెల్యే మాలకొండయ్య

### చీరాలలో 150 ట్రాక్టర్లతో రైతుల భారీ ర్యాలీ

చీరాల, మేజర్‌న్యూస్: అన్నదాత సుఖీభవ పథకం అమలును సమర్థిస్తూ చీరాల రైతులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని చీరాల ఎమ్మెల్యే మద్దూరి మాలకొండయ్య ట్రాక్టర్ నడిపి ప్రారంభించారు. ఈపురుపాలెం నుంచి చీరాల గడియార స్తంభం మీదుగా పందిళ్లపల్లి వరకు ట్రాక్టర్లపై 'జై చంద్రన్న' నినాదాలతో రైతులు ముందుకు సాగారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నం పెట్టే అన్నదాతకు పెద్దపీట వేయాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం మొదటి నుంచి రైతులకు అండగా ఉందని చెప్పారు. రైతే రాజు అనే నినాదంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నదాత సుఖీభవ పథకంతో రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపారన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి రైతు ఖాతాలో మొదట విడతగా రూ.7వేలు అందజేసి సీఎం చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేశారు అని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు అనేక విధాలుగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతవరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ సాంబశివరావు, కౌన్సిలర్లు, గ్రామ పార్టీ నాయకులు, టిడిపి జనసేన బిజెపి నేతలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే మా లక్ష్యం

## పీఏసీఎస్ నూతన కార్యాలయం, సింగిల్ విండో ప్రమాణ స్వీకారం

### సింగిల్ విండో చైర్మన్‌గా ఉప్పలపాటి హరిబాబుకు నియామకపత్రం అందజేసిన ఎమ్మెల్యే ఉగ్ర






పామూరు, మేజర్‌న్యూస్: ప్రతి రైతు శ్రమ ఫలించాలని సమస్యలకు తక్షణ పరిష్కారం లభించాలనే ధ్యేయంతో టిడిపి ప్రభుత్వం ముందుకు సాగుతుందని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం పట్టణంలోని మేజర్ పంచాయతీ పరిధిలో ఆధునిక సాంకేతికతతో నిర్మించిన మండల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (పీఏసీఎస్) నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్‌గా ఉప్పలపాటి హరిబాబు, డైరెక్టర్‌గా ఎలమందల రహీముల్లా ప్రమాణ స్వీకారం చేశారు. సింగిల్ విండో చైర్మన్ గా ఉప్పలపాటి హరిబాబుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ కార్యాలయం రైతుల సమస్యలకు సమగ్ర పరిష్కార కేంద్రంగా మారుతుంది. సింగిల్ విండో వ్యవస్థ ద్వారా పామూరు రైతులకు వెలుగునిచ్చేలా హరిబాబు పని చేస్తారని నమ్మకం ఉందన్నారు. సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో రైతుల కోసం నిరంతరం కృషి చేస్తాను. ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం చూపించి రైతులకు న్యాయం అందిస్తాను అని ధృఢసంకల్పం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, నేతలు బొల్లా నరసింహారావు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, సయ్యద్ అమీర్ బాబు, నొస్సం నాగేంద్ర చారి, షేక్ గౌస్ బాషా, పందిటి హరీష్, ఆకుపాటి వెంకటేష్, షేక్ హాజీ గౌస్, మన్నం రమణయ్య, మెంటా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీలక్ష్మీ అమ్మవారికి విశేషాలంకరణ



దర్శి, మేజర్‌న్యూస్: శ్రీ లక్ష్మీ అమ్మవారికి వివిధ రకాల పూలతో ఆదివారం శోభాయమానంగా భక్తులు అలంకరింపజేశారు. శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారికి వివిధ రకాలపూలతో అలంకరింపజేశారు. దేవాలయం ప్రాంగణమంతా పూలమాలలతో అలంకరించారు. దర్శికి చెందిన శ్రీలక్ష్మీ అమ్మవారి భక్తుడు కట్టే కోట హరీష్ అమ్మవారిని వివిధ రకాల పూలతో ప్రతి ఆదివారం అలంకరింప చేస్తూ ఉంటాడు.

## దర్శిలో మాజీ మంత్రి శిద్దా జన్మదిన వేడుకలు





దర్శి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దర్శిలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శిద్దా ప్రతినిధి మండాది సుబ్బారావు ఆధ్వర్యంలో ముందుగా గుడిలో పూజలు, కేక్ కట్టింగ్ మునిసిపల్ కార్మికులకు అన్నదానం, గొడుగుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు శిద్దా యువత బొగ్గరపు సుబ్బారావు, ఆయిల్ శ్రీను, సత్యం, మల్లి, జెమిని, అనీల్, శ్రీను, వీర, లోకేష్, వెంగయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## గుత్తివారి వివాహ వేడుకలో మండల టిడిపి నాయకులు




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పామూరు పట్టణంలోని అయ్యప్పస్వామి దేవస్థానం చైర్మన్, ప్రముఖ వ్యాపారవేత్త గుత్తిరాజా కుమార్తె శ్రీదివ్య వివాహం సందర్భంగా ఆదివారం అనిల్ గార్డెన్ పంక్షన్ హాలునందు జరిగిన వివాహ వేడుకల్లో మండలానికి పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొని పెండ్లికుమార్తె శ్రీదివ్యను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యన్.సి. మాల కొండయ్య, బొబ్బూరి రమేష్, పోకల మాల్యాద్రి, యువనేత మన్నేపల్లి కార్తీక్ నాయుడు, రేనాటి వెంకటేశ్వర్లు(ఆర్.వి), నల్లి నరేష్, జమకాల బ్రదర్స్, వెంకటనారాయణ, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# దోర్నాల పంచాయతీలో 'సుపరిపాలనలో తొలి అడుగు'

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: దోర్నాల పంచాయతీలోని అయిన ముక్కల, కొండారెడ్డి కాలనీ, యస్సీ మాల పాలెంలో 199 బూతు నందు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి చంద్రబాబు ప్రవేశ పెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించటం జరిగింది. ఒంగోలు పార్లమెంట్ టిఎన్.టి.యు.సి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల ద్వారా ఇంటింటా సంక్షేమం ఏడాది పాలనలో వృద్ధులకు పింఛన్ 4వేలకు పెంచి ఇవ్వడం జరిగింది. తల్లికి వందనం, దీపం పథకం, మెగా డీఎస్సీ వంటి హామీలు ప్రతిష్టాత్మకంగా అమలు చేశాము. రైతులకు పెట్టుబడి సాయం చేసి అండగా నిలవాలని అన్నదాత సుఖీభవ పథకం అమలు చేశారు. ఈ నెల 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం చేయవచ్చు.



వైసిపి హయాంలో అమ్మ ఒడి కేవలం ఒక విద్యార్థికే ఇస్తే కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది ఉంటే విద్యార్థులు అందరికీ తల్లికి వందనం ఇచ్చాము. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టాము.పరిస్థితి శ్రీకారం చుట్టాం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు తంగిరాల చెన్నారెడ్డి, బోళ్లా బాలకృష్ణ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జంగిలి పిచ్చయ్య, దూదేకుల తుమ్మలయ్య, యలకపాటి మరియబాబు, దర్సనం బద్రి, దండా రమణ, దండా గణేష్, నీరూరి మోజస్, దర్సనం యేసేబు, మట్టుపల్లి సుధాకర్, మోజస్, తప్పెట్ల త్రినాథరావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## సొసైటీ చైర్మన్, సభ్యులకు మన్నేపల్లి కార్తీక్ అభినందనలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆదివారం పామూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం(పిఎసియస్)అధ్యక్షుడుగా ఉప్పలపాటి హరిబాబు, డైరక్టరుగా యలమందల రహీముల్లా భాధ్యతలు చేపట్టిన సందర్భంగా సిఎస్ పురం పట్టణానికి చెందిన టీడీపీ యువనేత, పంచాయతీ వార్డుమెంబర్ మన్నేపల్లి కార్తీక్ నాయుడు చైర్మన్, సభ్యులను కలిసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సొసైటీ అభివృద్ధికి కృషి చేసి మరింత ఉన్నత పదవులు పొందాలని శుభాభినందనలు తెలుపుతున్నట్లు కార్తీక్ అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ హరిబాబు, డైరెక్టర్ రహిముల్లాను కలిసినవారిలో మన్నేపల్లి కార్తీక్, ఆర్.వి, పలువురు అభిమానులు ఉన్నారు.





## గ్రామపంచాయతీ ఏరియాలో ఫాగింగ్

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: జిల్లాలో విష జ్వరాలు ప్రబలుతున్నందున బాపట్ల జిల్లా కలెక్టర్ వారి ఆదేశములను అనుసరించి మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామ పంచాయతీ నందు స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ లో భాగంగా ఆదివారం గ్రామ సర్పంచ్ ధారా రవికిరణమయి చెన్నయ్య ఆధ్వర్యంలో ఫాగింగ్ చేయించారు.కార్యక్రమంలో పాల్గొన్న రేపల్లె డివిజనల్ అభివృద్ధి అధికారి పి.పద్మ, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఈ.విజయబాబు, భట్టిప్రోలు గ్రామపంచాయతీ కార్యదర్శి బి.మాంజీ నాయక్ మరియు మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొబ్బరి పీచు పరిశ్రమ అభివృద్ధిపై మాగుంట ప్రశ్న

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌లో కొబ్బరి పీసు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థలు, ఉద్యోగ కల్పన, అభివృద్ధి చర్యలు, ఆర్థిక-సాంకేతిక సహాయాలు, ప్రారంభ సంస్థల వృద్ధి కార్యక్రమాల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి జితిన్ రాంమంజ్హి సమాధానమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సహాయం పొందిన 743 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా కొబ్బరి పీసు సంస్థలు వున్నాయని, అందులో 5,944 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని తెలిపారు. కొబ్బరి పీసు పరిశ్రమ అభివృద్ధికి ప్రధాన కార్యక్రమాలను పి.యం. ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం, కాయర్ వికాస్ యోజన, ఫండ్ ఫర్ రీజనరేషన్ ఆఫ్ ట్రెడిషనల్ ఇండస్ట్రీస్ పథకాలను అమలు జరుగుచున్నవని తెలిపారు. కొత్త సంస్థలు ప్రాజెక్టుల ఏర్పాటుకు పి.యం.ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం, ఫండ్ ఫర్ రీజనరేషన్ ఆఫ్ ట్రెడిషనల్ ఇండస్ట్రీస్ పథకాల క్రింద 35 శాతం సబ్సిడీతో బ్యాంకు అప్పులు, సాంకేతిక సహాయాలు అందజేయబడునని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో పి.యం.ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం క్రింద 2020-21లో రూ.363.65 లక్షలు, 2021-22లో రూ.429.21 లక్షలు, 2022-23లో రూ.451.79 లక్షలు, 2023-24 లో రూ.292.34 లక్షలు మరియు 2024-25లో రూ.218.20 లక్షలు సబ్సిడీ ఇవ్వబడగా, ప్రకాశం జిల్లాలో 2021-22లో రూ.5.25 లక్షలు, 2022-23లో రూ.2.58 లక్షలు, 2023-24లో రూ.3.50 లక్షలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రీజనరేషన్ ఆఫ్ ట్రెడిషనల్ ఇండస్ట్రీస్ క్రింద 5 సం.లలో ఆంధ్రప్రదేశ్ లోని తూర్పు గోదావరి జిల్లాకు రూ. 395.50 లక్షలు ఇవ్వబడినదని తెలిపారు. కాయర్ బోర్డు వారు తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో ఒక జీవనోపాది వ్యాపార సంస్థను ఏర్పాటుచేసి, కొత్త కొబ్బరి పీచు ప్రాజెక్టుల ఏర్పాటుకు లబ్దిదారులకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నదని కేంద్ర మంత్రి తెలియజేశారు.



## ఏయిడెడ్ ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యాహ్న భోజన ఎథకం అమలు చేయాలి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో మాదిరిగా ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో చదివే పేద విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరుతూఎయిడెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ జోన్ 3 అర్జెడి పద్మకు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిడెడ్ ఇంటర్మీడియట్ దాదాపు అందరు పేద విద్యార్థులు చదువుతారని అయితే వారికి కూడా మధ్యాహ్నం భోజనం పథకం తో పాటు, ఉచిత పాఠ్యపుస్తకాలు అందజేయాలని కోరారు. అందజేసిన వినపత్రంపై ఆర్జెడి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎయిడెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గారపాటి పుష్పరాజు ,ప్రధాన సలహాదారుడు మురళీకృష్ణ, రాష్ట్ర ట్రెజరర్ పాటిబండ్ల లాబాను, ఒంగోలు ఏబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ వాణి తదితరులు పాల్గొన్నారు.

# ఐపిఎం ఉద్యోగుల సమస్యలకు పోరాటాలే శరణ్యం



ఒంగోలు, మేజర్‌న్యూస్: వైద్య ఆరోగ్య శాఖలో ఎంతో ప్రాధాన్యత కలిగిన ఐపియం ఆంధ్ర ప్రదేశ్ శాఖ నిర్వీర్యం కావడానికి డిపార్ట్ మెంట్ అధికారులే కారణమని ఐపిఎంను నిలబెట్టుకోవాలన్నా, పూర్వ వైభవం సాధించుకోవాలన్నా, ఉద్యోగస్తులు పదోన్నతులు పొందాలన్నా, ఆత్మగౌరవం నిలబెట్టుకోవాలన్నా, సమస్యలకు పరిష్కారం పోరాటాలే శరణ్యమని నేడు విజయవాడ ప్రెస్ క్లబ్‌లో ఆంధ్ర ప్రదేశ్ ఐపిఎం ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఏవి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు మాట్లాడుతూ డిపార్ట్ మెంట్ లో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి సంఘం రాజీలేని పోరాటం చేయనున్నట్లు, అలాగే డిపార్ట్ మెంట్‌లో ఉద్యోగుల సమస్యలపై సరైన సమాచారం ప్రభుత్వానికి అందడం లేదని, పదోన్నతులకు కొంతమంది అడ్డుగా నిలిచారని, డిపార్ట్ మెంట్ మనుగడ సాగించాలంటే ఇంచార్జ్ పాలనను కాకుండా డైరెక్టర్ పోస్ట్ మంజూరు చేసి, అర్హులైన వారిని నియమించాలని, స్టేట్ ఫుడ్ లేబొరేటరీని వెంటనే ప్రారంభించాలని, తిరుపతి జిల్లా ప్రయోగ శాలలో అర్హులైన సీనియర్ అనలిస్ట్ లను కాదని ఒక సంవత్సరం డిప్యూటేషన్ పై వచ్చిన డాక్టర్లకు అప్పగించే విధానాన్ని ఖండిస్తున్నామన్నారు. జిల్లా ప్రయోగశాలను నిర్వీర్యం చేసే విధానం అక్రమమని, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్లు చాలామంది పదోన్నతులు లేకుండానే పదవి విరమణ చేయుచున్నారని అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని, గజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వారికి అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్‌గా పదోన్నతులు కల్పించాలని, అర్హులైన ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లకు గజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతులు కల్పించాలని, 20 సంవత్సరాలుగా శాంపిల్ టేకర్లుగా విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అపరిష్కృతంగా ఐపియంలో ఉన్న సమస్యల పరిష్కారానికి మద్దతు ఇస్తామన్నారు. యునైటెడ్ మెడికల్ హెల్త్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ తాళ్లూరి వెంకటేశ్వర్లు, నేషనల్ హెల్త్ మిషన్ జేఏసీ చైర్మన్ దయామణి, విజయవాడ మున్సిపల్ ఆల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చలం, మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు బి శ్రీనివాసరావు, ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు నాగేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీనివాసరావు, గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.యస్ నారాయణ, ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గాలంకి సతీష్, సంఘం జనరల్ సెక్రెటరీ ఆర్. శ్రీనివాసులు, సప్పా శ్రీనివాస్, యుగంధర్. శివకుమార్ సత్యనారాయణ, గంగాధర్, సుధీర్, సూర్య ప్రకాష్,వీరబ్రహం, చుక్కారావు, మోజస్,బ్లెస్సి పంతులు, వివిధరకాల సంఘాలు పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేశారు.



## పేద ప్రజల కోసమే వైద్య శిబిరం ఏర్పాటు

టంగుటూరు, మేజర్‌న్యూస్: పేద ప్రజల కోసమే ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేసినట్లు విజ్ఞాన కేంద్రం అధ్యక్షులు కాట్రగడ్డ రమేష్ బాబు, ప్రధానోపాద్యాలు యాతం శ్రీనివాస్ పేర్కొన్నారు. మండలంలోని పొందూరు గ్రామంలో పమిడి కోటయ్య- వెంకట శేషమ్మ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఎయిమ్స్ హాస్పిటల్ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని దాదాపు 250 మంది గ్రామ ప్రజలు ఉపయోగించు కున్నారని, అత్యధికంగా పేదలకు ఉపయోగం జరగడం ఆనందంగా ఉందని దాదాపు లక్ష రూపాయలు మందులు ఉచితంగా పంపిణి జరిగిందని, ముఖ్యంగా నిష్ణాతులైన వైద్యులు రమణారెడ్డి, రామ లింగేశ్వరరావు, కార్తీక్, నీరజ శిబిరంలో పాల్గొన్నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన గ్రామ ప్రజలకు, సహాయ సహకారాలు అందించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని, భవిష్యత్‌లో విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పమిడి కోటయ్య కుమారుడు పమిడి ప్రసాద్, గ్రామ సర్పంచ్ కోటిలింగం, ఎంపీటీసీ నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ బలరాం, గ్రామ పెద్దలు ఏరువ ఆనందరావు, శివరామకృష్ణ, మాజీ సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, ఎస్‌యంసి చైర్మన్ కొల్లూరి సుధాకర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 11న కళాకారులారా తరలిరండి

ఒంగోలు, మేజర్‌న్యూస్: కళాకారుల మహా ర్యాలీలో పాల్గొందామ, కళాకారుల ఐఖ్యతను చాట్టుకొందాము , కళాకారుల హక్కులను సాధించుకొందామని ఈ ర్యాలీ 11వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ఒంగోలు సివిఎన్ రీడింగ్ రూమ్, క్లబ్ నుండి కళాకారుల వేష ధారణతో పౌరాణిక పద్యాలతో, డప్పు విన్యాసాలతో, జానపద నృత్యాలతో బయలుదేరి జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రాన్ని అందచేస్తారని జిల్లా రంగ భూమి కళాకారుల సంఘం అంగలకుర్తి ప్రసాద్ (ప్రధాన కార్యదర్శి) తెలిపారు.